పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి


ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

గుడివాడ టౌన్: పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఏలూరు రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేవలం కార్పొరేట్ సంస్థలకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం కోసం కుదుర్చుకున్న ఒప్పందాలు చార్జీల పెంపునకు కారణమన్నారు. వెంటనే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి, నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, సీపీఐ నాయకులు సీహెచ్. సత్యనారాయణ, కె. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు

మండవల్లి: రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ కె.,గోపాల్ అన్నారు. భైరవపట్నం, శోభనాద్రిపురంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మూడు అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. బొల్లెంపల్లి కృష్ణారావు, సర్పంచ్ రాధా నాగేంద్ర పాల్గొన్నారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

గుడివాడరూరల్: మండలంలోని చిలకమూడి, సైదేపూడి గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సుల ముగింపును నిర్వహించారు. సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగబాబులు పాల్గొన్నారు.

ముగిసిన ఆన్ జాబ్ ట్రైనింగ్ క్లాసులు

మొవ్వ: స్థానిక క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ వృత్తి విద్యా విభాగం (ఒకేషనల్)లో 31 రోజులుగా సాగుతున్న ఆన్ జాబ్ ట్రైనింగ్ క్లాసులు బుధవారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రసాదశాస్త్రి తెలిపారు. విద్యార్థులకు ఈ శిక్షణ ఉద్యోగ నైపుణ్యాలకు ఉపయోగపడుతుందన్నారు. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలలో 100 మార్కులు ఈ ట్రైనింగ్‌కు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ తరగతులను కళాశాల అధ్యాపకులు రంగనాయకులు, గౌరమ్మ, సీహెచ్ ఆనంద్, విజయభేరీ, వాసుబాబు, ఆనందరావు పర్యవేక్షించారు.

జగనన్న కాలనీని పరిశీలించిన విజిలెన్స్ అధికారులు

పెదపూడి(మొవ్వ): మొవ్వ మండలంలోని పెదపూడిలో గత ప్రభుత్వ హయాంలో భూములు కొని పేద వర్గాలుగా అందజేసిన జగనన్న కాలనీ రూపురేఖలను మంగళవారం రాత్రి విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తమ భూముల అమ్మిన రైతులలో కొందరైన పులి దుర్గాప్రసాద్, దగాని వెంకటేశ్వరరావు, దగాని రాధాకృష్ణ నుంచి భూములకు సంబంధించిన వివరాలు సేకరించారు. మండల గృహ నిర్మాణ శాఖ అధికారి వంశీ, పెదపూడి సచివాలయ వీఆర్వో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

హైస్కూల్‌కు కంప్యూటర్ల బహూకరణ


ఆలపాడు హైస్కూల్లో దాతల సాయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్

కైకలూరు: విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో హైదరాబాదుకు చెందిన నోడ్ ఆంగ్లో ఎడ్యుకేషన్‌కు చెందిన ఎర్రంశెట్టి పాండు, సతీష్ సోదరులు రూ.6 లక్షలతో ఆలపాడు ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయించారు. మొత్తం ఎనిమిది కంప్యూటర్లు, అందుకు అవసరమైన ఫర్నిచర్‌ను సమకూర్చారు. కైకలూరులో నివాసం ఉండే పాండు, సతీష్ తండ్రి విశ్రాంత పంచాయతీ సెక్రటరీ సారథి కంప్యూటర్ ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ కొప్పుల కృష్ణకుమారి పాల్గొన్నారు.

సోలార్ పెట్టు.. రూ.కోటి పట్టు

- గ్రామమంతా సోలార్ విద్యుత్ వినియోగిస్తే రూ.కోటి నజరానా
- గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆఫర్
- జిల్లాలో ఎనిమిది మోడల్ సోలార్ గ్రామాల ఎంపిక


ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్(ఫైల్)

గుడ్లవల్లేరు: ఆక్సిజన్‌తో సమానంగా అత్యవసరమైన విద్యుత్ వాడకాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని అమల్లోకి తెచ్చింది. కేవలం విద్యుత్ వినియోగంలోనే గాక ప్రకృతిలో కాలుష్య నివారణలో భాగంగా పర్యావరణ పరిరక్షణ చేసుకునేందుకు ఈ పథకం దోహదపడుతుంది. ఈ పథకం అమల్లో భాగంగా ఆర్థిక ప్రోత్సాహకాలను కూడా కేంద్రం ఇస్తోంది. నిర్దేశిత లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పల్లెలు, పట్టణాల్లో ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు లబ్ధిదారులకు రాయితీలను ప్రకటించారు. దేశ వ్యాప్తంగా జిల్లాల పరిధిలో నియోజవర్గాల వారీగా ఐదు వేలకు పైగా జనాభా కలిగిన పంచాయతీల్లో మోడల్ సోలార్ గ్రామాలను ఎంపిక చేశారు. ఒక కిలో వాట్ నుంచి మూడు కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెల్స్‌ను అమర్చుకున్న లబ్ధిదారులకు రూ.30 వేలు, రూ.60 వేలు, రూ.78 వేల చొప్పున రాయితీని కేంద్రం అందించేందుకు ఉత్తర్వులను జారీ చేసింది. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటులో పోటీ పరిస్థితుల్లో జిల్లాల వారీగా అత్యధికంగా లక్ష్యం సాధించిన పంచాయతీ ఖజానాకు రూ.కోటి నగదు నజరానాను జమ చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. ఈ పథకంపై ఎంపిక కాబడిన మోడల్ గ్రామాల్లోని స్థానికులకు అవగాహన సదస్సులను కూడా విద్యుత్ అధికారులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ఎనిమిది సోలార్ మోడల్ గ్రామాలు ఎంపిక చేశారు. ఆతుకూరు, వేలేరు, నిడమానూరు, పి.వి.పల్లి, వెంట్రప్రగడ, కె.ఎస్.ఎన్.పాలెం, కందలంపాడు, యార్లగడ్డ గ్రామాలను కేంద్రం ఎంపిక చేసింది.

రూ.కోటి నజరానాతో అభివృద్ధికి మేలు...

జిల్లాలో ఐదు వేలకు పైగా జనాభా కలిగిన ఆయా పంచాయతీల వారీగా పోటీ దృష్ట్యా సౌర ఫలకాల ఏర్పాటులో అత్యధికంగా ఫలితాలను సాధించాలి. అప్పుడే విజేతగా నిలిచిన పంచాయతీ ఖాజానాకు కోటి రూపాయలను కేంద్ర ప్రభుత్వం నగదు బహుమతిని అందిస్తుంది. ఈ నిధులను వివిధ అభివృద్ధి పనులకు వినియోగించుకునే సౌలభ్యం ఉంటుంది. వ్యక్తిగతంగా విద్యుత్ బిల్లు తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరంగా ప్రయోజనాలను నిర్దేశించారు. మిగులు విద్యుత్ గ్రిడ్‌లోకి ఎన్ని యూనిట్లు వెళ్లిందో ఆ మేరకు డబ్బు తిరిగి వినియోగదారులకు జమ అవుతుంది. నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టింది. సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగానికి ప్రత్యామ్నాయ మార్గాలపై కేంద్రం ఈ విధమైన పథకాలపై మరిన్ని కార్యాచరణలు చేపడుతున్నారు.

ప్రచారం విస్తృతం..



సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద జిల్లాలోని ఎంపిక చేసిన సోలార్ మోడల్ గ్రామాల పరిధిలోని వినియోగదారులు తమ ఇళ్లు, భవంతులపై రాయితీతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యుత్ తయారీలో భాగస్వాములను చేస్తాం. ఈ పథకం వలన వచ్చే ప్రోత్సాహకాలపై అవగాహన చేసేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. ఇప్పటికే అవగాహన సదస్సులు ఏర్పాటు చేశాం. పంచాయతీల వారీగా దరఖాస్తులను నమోదు చేసుకున్నారు. టెండరు ప్రక్రియ ప్రకారమే గృహాలపై సోలార్ ప్యానెల్స్‌ను అమరుస్తారు. పురోగతి ఉంటే కేంద్ర ప్రభుత్వం రూ.కోటి నిధులను నజరానా కింద విజేతలైన పంచాయతీలకే నేరుగా జమ చేస్తోంది.

– ఎం.సత్యానందం, విద్యుత్ ఎస్ఈ, మచిలీపట్నం సర్కిల్

పారిశుద్ధ్యంపై దృష్టి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

మండవల్లి: పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గా ప్రసాద్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు సక్రమంగా ఉండే విధంగా చూడాలన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు ముంగర విజయనిర్మల, వైస్ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, ఎంపీడీఓ కె.రామలింగేశ్వరరావు, ఈఓపీఆర్డీ శేఖర్ పాల్గొన్నారు.

సామర్థ్యాలకు అనుగుణంగా బోధన

ముదినేపల్లి రూరల్: ప్రాథమిక విద్యార్థుల మానసిక సామర్థ్యాలకు అనుగుణంగా నైపుణ్యాలతో బోధన చేయాలని ఎంఈఓ కె.నరేష్‌కుమార్ అన్నారు. మండలంలోని కాకరవాడ ప్రాథమిక పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యార్థులకు గణితం, ఆంగ్లం వంటి సబ్జెక్టులపై ఉండే భయాలను, అపోహలను విడనాడే విధంగా సులభ శైలిలో బోధించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం సక్రమంగా అమలు చేయాలని సూచించారు. రికార్డులు తనిఖీ చేశారు.

వైభవంగా జగన్నాథుడికి లక్ష తులసి పూజ


లక్ష తులసి పూజ నిర్వహిస్తున్న అర్చకులు

ముదినేపల్లి రూరల్: రెండో పూరీగా ప్రసిద్ధి చెందిన వడాలి శ్రీజగన్నాథస్వామి ఆలయంలో స్వామికి లక్ష తులసి పూజ బుధవారం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పలువురు అర్చకులు శ్రీసుభద్ర బలరామ సహిత జగన్నాథస్వామి వారి దారు విగ్రహాలను అందంగా అలంకరించి వేద మంత్రాల నడుమ లక్ష తులసి పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణ చేశారు.

ఘనంగా ధనుర్మాస మహోత్సవాలు


స్వామికి హారతి ఇస్తున్న అర్చకులు

గుడివాడ టౌన్: వార్షిక ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా స్థానిక జగన్నాథపురం పాటిమీద వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ముత్యాల హారతి నిర్వహించారు. ఆలయంలో ధనుర్మాసాల నిర్వాహణ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విశేష పూజలు చేసినట్లు ఆలయ ఈఓ కె. వేణుగోపాలరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదాంతం అప్పలాచార్యులు పాల్గొన్నారు.

గోదాదేవి, రంగనాథ స్వామికి ముత్యాల హారతి


స్వామికి ముత్యాల హారతులిస్తున్న భక్తులు

పామర్రు: ధనుర్మాసం సందర్భంగా పలు వైష్ణవ ఆలయాల్లో విశేష పూజలను నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక విష్ణాలయంలో భక్తులు స్వామివార్లకు ముత్యాల హారతిని సమర్పించారు. ఆలయంలో పూజా కార్యక్రమాలను అర్చకులు రొంపిచర్ల భార్గవ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

కరెంటు బిల్లులు భోగి మంటల్లో పడేయండి

కలిదిండి(కైకలూరు): ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను భోగిమంటల్లో పడేయాలని సీపీఎం కలిదిండి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి శేషపు మహాకాళిరావు ప్రజలకు పిలుపునిచ్చారు. మూలలంక గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ప్రస్తుత కరెంటు బిల్లులను నిరసిస్తూ కర పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు విలవిలలాడుతుంటే విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలను మోపి అదానీకి దోచి పెట్టడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని చెప్పిన కూటమి పార్టీ నాయకులు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. సామాన్యులకు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల మహేష్, సీహెచ్ శ్రీకాంత్, పి.సత్యనారాయణ. ఎస్ఎస్‌వీ సత్యనారాయణ పాల్గొన్నారు.

చదువు, నైపుణ్యాలే భవిష్యత్‌కు దారి

మండవల్లి: చదువు, నైపుణ్యాలే భవిష్యత్‌కు దారి చూపుతాయని సూదాబత్తుల విజయ్‌కుమార్ అన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గుడివాడ గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో చింతపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం డి.రవికుమార్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మానవతా సంస్థ చైర్మన్ వెంకట సత్యనారాయణ, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీల్లో విజేతలు

గుడివాడ టౌన్: సంక్రాంతిని పురస్కరించుకుని పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన పోటీల్లో 20 మంది విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించారు. గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగినట్లు గ్రంథాలయఅధికారి వెంకటరమణ తెలిపారు.

- స్థానిక విద్యావికాస్ హైస్కూల్లో జరిగిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్‌లు ముప్పాళ్ల సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రపంచ ఖో-ఖో పోటీల రిఫరీగా మడకా ప్రసాదు



గుడివాడ టౌన్: ప్రపంచ ఖో-ఖో కప్ పోటీలకు గుడివాడ ఎస్‌పీఎస్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు మడకా ప్రసాద్ చీఫ్ రిఫరీగా నియమితులయ్యారు. ఈ మేరకు బోర్డు కన్వీనర్ రాష్ట్ర ఖో-ఖో సంఘం కార్యదర్శి ఎం. సీతారామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుంచి ఢిల్లీలో జరిగే మొట్టమొదటి ప్రపంచ ఖో-ఖో కప్ పోటీలకు మడకా ప్రసాదు నియామకం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. మడకా ప్రసాదును పురపాలక సంఘ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

లారీ ఢీ కొని పెదనాన్న, కుమారుడు దుర్మరణం


ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

అయ్యంకి(మొవ్వ): మొవ్వ మండలం యద్దనపూడి శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెదనాన్న, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందారు. కూచిపూడి పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మొవ్వ మండలం అయ్యంకి గ్రామానికి చెందిన పడమట నాగరాజు(39), గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన పటమట పెద నాగ మునేశ్వరరావు(60)లు ద్విచక్ర వాహనంపై కూచిపూడి నుంచి అయ్యంకి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ వీరిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మృతుల తలకు బలమైన గాయాలు కావటంతో ఘటనా స్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనపై పామర్రు ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్(కూచిపూడి ఇన్‌చార్జి) కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు కారణమైన లారీని అదుపులోకి తీసుకున్నారు. కాగా మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నాగరాజుకు భార్య, మునేశ్వరరావుకు భార్య, వివాహమైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెదనాన్న, కుమారుడు కలిసి వ్యవసాయం చేస్తుంటారు. వీరు మొవ్వ మండలం పాలంకిపాడులో బుధవారం ఉదయం మృతి చెందిన బంధువు అంత్యక్రియలకు కలిసి హాజరయ్యారు.

బరితెగింపునకు రెఢీ

సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపందేలు, కోతముక్క, గుండాటకు గుడివాడ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు బరులు సిద్ధం చేస్తున్నారు. పట్టణంలోని బైపాస్‌రోడ్డు సమీపంలో తొమ్మిది ఎకరాల్లో భారీగా కోడిపందేలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహించేందుకు అధికార పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.


గుడివాడ బైపాస్‌రోడ్డులో కూటమి నాయకులు కోడిపందాలు, కోతముక్కకు సిద్ధం చేసిన బరి


బైపాస్‌రోడ్డులో కోడి పందేలకు సిద్ధం చేసిన బరి

బరులు సిద్ధం చేస్తున్న అధికార పార్టీ నేతలు

గుడివాడరూరల్: గుడివాడరూరల్ మండలంలోని బిళ్లపాడు, రామనపూడి గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసేందుకు కూటమి నాయకులు సిద్ధమవుతున్నారు. నందివాడ మండలం పోలుకొండ, పుట్టగుంట, తమిరిశ గ్రామాల్లో భారీగా కోడి పందేలు, కోతముక్క నిర్వహించేందుకు బరులు సిద్ధం చేస్తున్నారు. పోలుకొండ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించిన వాటిని ధ్వంసం చేసి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేందుకు బరి సిద్ధం చేస్తున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పుట్టగుంటలో జాతీయ రహదారి పక్కనే బరి సిద్ధం చేస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమిరిశ జెడ్పీ ఉన్నత పాఠశాల పక్కనే కోడిపందేలు, జూదాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నందివాడ గ్రామంలో పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో పందేలు నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు, కౌతవరం, అంగలూరు, కూరాడ గ్రామాల్లో అధికార పార్టీ నాయకులే దగ్గర ఉండి స్వయంగా బరులు సిద్ధం చేస్తున్నారు.

పట్టించుకోని పోలీసులు

సంక్రాంతి పండుగ నెపంతో నియోజకవర్గంలోని గుడివాడ పట్టణ, రూరల్,నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని పలు గ్రామాల్లో అధికార పార్టీ నేతలే భారీగా బరులు ఏర్పాట్లు చేస్తున్నా సంబంధిత పోలీస్ అధికారులు మాత్రం తమకేమి తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జూదాలు నిర్వహించేందుకు ఎక్సైజ్, పోలీస్ అధికారులతో నిర్వాహకులు ముందస్తు ఒప్పందాలు చేస్తున్నట్లు సమాచారం. ఆయా శాఖల అధికారులకు భారీస్థాయిలో ముడుపులు ముట్టచెప్పినట్లు విశ్వసనీయ సమాచారం.

కోడి పందేల బరులు సిద్ధం

పామర్రు: సంక్రాంతికి కోడి పందెల బరులను సిద్ధం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి చెందిన ఓ చోటా నేత ఆధ్వర్యంలో పామర్రు మండలం పెదమద్దాలి శివారు కొత్తూరులో బరి ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. సుమారు 2.5 ఎకరాల విస్తీర్ణం గల పొలాన్ని రూ.70వేల అద్దెకు తీసుకుని దానిలో కోడి పందేలను నిర్వహించాలని తలపెట్టాడు. ఆ బరిలో కోత ముక్క, గుండాట, పేకాట, మద్యం స్టాళ్లు, చికెన్ పకోడి, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటుకు సంబంధిత వ్యక్తుల వద్ద నుంచి రూ.7 లక్షల వరకు వసూలు చేసి వారికి వాటిని అప్పగించినట్లు సమాచారం. ఈ బరిలో రూ.10 వేల నుంచి రూ.లక్షల వరకు పందేలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం కొత్తూరులో కోడిపందేల బరిని సిద్ధం చేస్తున్నారు.


పామర్రు మండలంలో కోళ్ల పందేలకు సిద్ధం చేస్తున్న బరి

పట్టించుకోని పోలీసులు

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ సంక్రాంతికి రెండు వారాల ముందు నుంచే గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసేవారు. అయితే ఈ ఏడాది మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో కోడి పందేలకు ఏర్పాట్లు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

అందరూ ఐక్యంగా ఉండాలి


చిన్నారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు: చిన్నారులు కుల మతాలకు తావులేకుండా అందరూ ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. స్థానిక అసీసీ హైస్కూల్లో జరిగిన సానుభూతి పండుగ వేడుకలో బుధవారం ఆయన మాట్లాడారు. చిన్నారులకు క్రమశిక్షణతో ఉంటూ అందరితో కలిసి మెలసి మెలగడం నేర్పించాలన్నారు. అనంతరం పలువురు చిన్నారుల పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

జమీగొల్వేపల్లి(పామర్రు): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వీటికి పాల్పడే వారు శిక్షార్హులని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.విజయకుమారి అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లి, అడ్డాడ గ్రామాల్లోని జెడ్పీ హైస్కూల్లో కిషోర బాలికలకు కిషోర వికాసం గ్రామ స్థాయి అవగాహన సదస్సులను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు చేస్తే వారికి అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. కిషోర బాలికల్లో రక్త హీనత లేకుండా ఉండేందుకు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. కిషోర వికాసం గ్రామ స్థాయి కమిటీ కన్వీనర్ నాగలక్ష్మి, జమీగొల్వేపల్లి హైస్కూల్ హెచ్ఎం.ఉషారాణి, అడ్డాడ జెడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం పద్మశ్రీ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు


విద్యార్థుల నృత్యాలు

గుడ్లవల్లేరు: స్థానిక వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్స్‌కు జూనియర్స్‌కు మధ్య స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు తెలిపారు. సంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలతో పాటు సినీ పాటలకు చేసిన డ్యాన్సులు ఆహూతులను ఉర్రూతలూగించాయి.

పెంచిన విద్యుత్‌ చార్జీలు వెంటనే తగ్గించాలి



ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

గుడివాడ టౌన్‌: పెంచిన విద్యుత్‌ చార్జీలను వెంటనే తగ్గించాలని వామపక్ష నాయకులు డిమాండ్‌ చేశారు. స్థానిక ఏలూరు రోడ్డులోని విద్యుత్‌ సబ్‌ స్టేషన్‌ వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేవలం కార్పొరేట్‌ సంస్థలకు ప్రజల సొమ్ము దోచిపెట్టడం కోసం కుదుర్చుకున్న ఒప్పందాలు చార్జీల పెంపునకు కారణమన్నారు. వెంటనే ప్రభుత్వం కార్పొరేట్‌ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి, నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, సీపీఐ నాయకులు సీహెచ్‌. సత్యనారాయణ, కె. సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు

మండవల్లి: రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్‌ కె.,గోపాల్‌ అన్నారు. భైరవపట్నం, శోభనాద్రిపురంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మూడు అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. బొల్లెంపల్లి కృష్ణారావు, సర్పంచ్‌ రాధా నాగేంద్ర పాల్గొన్నారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

గుడివాడరూరల్‌: మండలంలోని చిలకమూడి, సైదేపూడి గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సుల ముగింపును నిర్వహించారు. సీనియర్‌ అసిస్టెంట్‌ విజయలక్ష్మి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ నాగబాబులు పాల్గొన్నారు.

ముగిసిన ఆన్‌ జాబ్‌ ట్రైనింగ్‌ క్లాసులు

మొవ్వ: స్థానిక క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్‌ కళాశాల ఇంటర్‌ వృత్తి విద్యా విభాగం (ఒకేషనల్‌)లో 31 రోజులుగా సాగుతున్న ఆన్‌ జాబ్‌ ట్రైనింగ్‌ క్లాసులు బుధవారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్స్‌పాల్‌ ప్రసాదశాస్త్రీ తెలిపారు. విద్యార్థులకు ఈ శిక్షణ ఉద్యోగ నైపుణ్యాలకు ఉపయోగపడుతుందన్నారు. ఇంటర్మీడియట్‌ మొదటి, ద్వితీయ సంవత్సరం పబ్లిక్‌ పరీక్షలలో 100 మార్కులు ఈ ట్రైనింగ్‌కు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ తరగతులను కళాశాల అధ్యాపకులు రంగనాయకులు, గౌరమ్మ, సీహెచ్‌ ఆనంద్‌, విజయభేరీ, వాసుబాబు, ఆనందరావు పర్యవేక్షించారు.

జగనన్న కాలనీని పరిశీలించిన విజిలెన్స్‌ అధికారులు

పెదపూడి(మొవ్వ): మొవ్వ మండలంలోని పెదపూడిలో గత ప్రభుత్వ హయాంలో భూములు కొని పేద వర్గాలుగా అందజేసిన జగనన్న కాలనీ రూపు రేఖలను మంగళవారం రాత్రి విజిలెన్స్‌ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తమ భూముల అమ్మిన రైతులలో కొందరైన పులి దుర్గా ప్రసాద్‌, దగాని వెంకటేశ్వరరావు, దగాని రాధాకృష్ణ నుంచి భూములకు సంబంధించిన వివరాలు సేకరించారు. మండల గృహ నిర్మాణ శాఖ అధికారి వంశీ, పెదపూడి సచివాలయ వీఆర్వో రాజేంద్రప్రసాద్‌ పాల్గొన్నారు.

హైస్కూల్‌కు కంప్యూటర్ల బహూకరణ



ఆలపాడు హైస్కూల్లో దాతల సాయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ ల్యాబ్‌

కైకలూరు: విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో హైదరాబాదుకు చెందిన నోడ్‌ ఆంగ్లో ఎడ్యుకేషన్‌కు చెందిన ఎర్రంశెట్టి పాండు, సతీష్‌ సోదరులు రూ.6 లక్షలతో ఆలపాడు ఉన్నత పాఠశాలలో కంప్యూటర్‌ ల్యాబ్‌ను ఏర్పాటు చేయించారు. మొత్తం ఎనిమిది కంప్యూటర్లు, అందుకు అవసరమైన ఫర్నిచర్‌ను సమకూర్చారు. కైకలూరులో నివాసం ఉండే పాండు, సతీష్‌ తండ్రి విశ్రాంత పంచాయతీ సెక్రటరీ సారథి కంప్యూటర్‌ ల్యాబ్‌ను బుధవారం ప్రారంభించారు. సర్పంచ్‌ కొప్పుల కృష్ణకుమారి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌

జమీగొల్వేపల్లి(పామర్రు): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వీటికి పాల్పడే వారు శిక్షార్హులని ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ ఎస్‌.వి జయకుమారి అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లి, అడ్డాడ గ్రామాల్లోని జెడ్పీ హైస్కూల్లో కిషోర బాలికలకు కిషోర వికాసం గ్రామ స్థాయి అవగాహన సదస్సులను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు చేస్తే వారికి అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. కిషోర బాలికల్లో రక్త హీనత లేకుండా ఉండేందుకు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. కిషోర వికాసం గ్రామ స్థాయి కమిటీ కన్వీనర్‌ నాగలక్ష్మి, జమీగొల్వేపల్లి హైస్కూల్‌ హెచ్‌ఎం.ఉషారాణి, అడ్డాడ జెడ్పీ హైస్కూల్‌ ఇన్‌చార్జి హెచ్‌ఎం పద్మశ్రీ పాల్గొన్నారు.

సోలార్‌ పెట్టు.. రూ.కోటి పట్టు

- గ్రామమంతా సోలార్‌ విద్యుత్‌ వినియోగిస్తే రూ.కోటి నజరానా
- గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సరికొత్త ఆఫర్‌
- జిల్లాలో ఎనిమిది మోడల్‌ సోలార్‌ గ్రామాల ఎంపిక



ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్‌ ప్యానెల్స్‌(ఫైల్‌)

గుడ్లవల్లేరు: ఆక్సిజన్‌తో సమానంగా అత్యవసరమైన విద్యుత్‌ వాడకాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం సూర్య ఘర్‌ ముఫ్త్‌ బిజిలీ యోజన పథకాన్ని అమల్లోకి తెచ్చింది. కేవలం విద్యుత్‌ వినియోగంలోనే గాక ప్రకృతిలో కాలుష్య నివారణలో భాగంగా పర్యావరణ పరిరక్షణ చేసుకునేందుకు ఈ పథకం దోహదపడుతుంది. ఈ పథకం అమల్లో భాగంగా ఆర్థిక ప్రోత్సాహకాలను కూడా కేంద్రం ఇస్తోంది. నిర్దేశిత లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పల్లెలు, పట్టణాల్లో ఇళ్లపై సోలార్‌ ప్యానెల్స్‌ ఏర్పాటుకు లబ్ధిదారులకు రాయితీలను ప్రకటించారు. దేశ వ్యాప్తంగా జిల్లాల పరిధిలో నియోజవర్గాల వారీగా ఐదు వేలకు పైగా జనాభా కలిగిన పంచాయతీల్లో మోడల్‌ సోలార్‌ గ్రామాలను ఎంపిక చేశారు. ఒక కిలో వాట్‌ నుంచి మూడు కిలోవాట్ల వరకు సోలార్‌ ప్యానెల్స్‌ను అమర్చుకున్న లబ్ధిదారులకు రూ.30 వేలు, రూ.60 వేలు, రూ.78 వేల చొప్పున రాయితీని కేంద్రం అందించేందుకు ఉత్తర్వులను జారీ చేసింది. సోలార్‌ ప్యానెల్స్‌ ఏర్పాటులో పోటీ పరిస్థితుల్లో జిల్లాల వారీగా అత్యధికంగా లక్ష్యం సాధించిన పంచాయతీ ఖజానాకు రూ.కోటి నగదు నజరానాను జమ చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. ఈ పథకంపై ఎంపిక కాబడిన మోడల్‌ గ్రామాల్లోని స్థానికులకు అవగాహన సదస్సులను కూడా విద్యుత్‌ అధికారులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ఎనిమిది సోలార్‌ మోడల్‌ గ్రామాలు ఎంపిక చేశారు. ఆతుకూరు, వేలేరు, నిడమానూరు, పి.వి.పల్లి, వెంట్రప్రగడ, కె.ఎస్‌.ఎన్‌.పాలెం, కందలంపాడు, యార్లగడ్డ గ్రామాలను కేంద్రం ఎంపిక చేసింది.

రూ.కోటి నజరానాతో అభివృద్ధికి మేలు...

జిల్లాలో ఐదు వేలకు పైగా జనాభా కలిగిన ఆయా పంచాయతీల వారీగా పోటీ దృష్ట్యా సౌర ఫలకాల ఏర్పాటులో అత్యధికంగా ఫలితాలను సాధించాలి. అప్పుడే విజేతగా నిలిచిన పంచాయతీ ఖాజానాకు కోటి రూపాయలను కేంద్ర ప్రభుత్వం నగదు బహుమతిని అందిస్తుంది. ఈ నిధులను వివిధ అభివృద్ధి పనులకు వినియోగించుకునే సౌలభ్యం ఉంటుంది. వ్యక్తిగతంగా విద్యుత్‌ బిల్లు తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరంగా ప్రయోజనాలను నిర్దేశించారు. మిగులు విద్యుత్‌ గ్రిడ్‌లోకి ఎన్ని యూనిట్లు వెళ్లిందో ఆ మేరకు డబ్బు తిరిగి వినియోగదారులకు జమ అవుతుంది. నిరంతరాయంగా విద్యుత్‌ ఇవ్వాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టింది. సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగానికి ప్రత్యామ్నాయ మార్గాలపై కేంద్రం ఈ విధమైన పథకాలపై మరిన్ని కార్యాచరణలు చేపడుతున్నారు.

ప్రచారం విస్తృతం..



సూర్య ఘర్‌ ముఫ్త్‌ బిజిలీ యోజన పథకం కింద జిల్లాలోని ఎంపిక చేసిన సోలార్‌ మోడల్‌ గ్రామాల పరిధిలోని వినియోగదారులు తమ ఇళ్లు, భవంతులపై రాయితీతో సోలార్‌ ప్యానెల్స్‌ ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యుత్‌ తయారీలో భాగస్వాములను చేస్తాం. ఈ పథకం వలన వచ్చే ప్రోత్సాహకాలపై అవగాహన చేసేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. ఇప్పటికే అవగాహన సదస్సులు ఏర్పాటు చేశాం. పంచాయతీల వారీగా దరఖాస్తులను నమోదు చేసుకున్నారు. టెండరు ప్రక్రియ ప్రకారమే గృహాలపై సోలార్‌ ప్యానెల్స్‌ను అమరుస్తారు. పురోగతి ఉంటే కేంద్ర ప్రభుత్వం రూ.కోటి నిధులను నజరానా కింద విజేతలైన పంచాయతీలకే నేరుగా జమ చేస్తోంది.

– ఎం.సత్యానందం, విద్యుత్‌ ఎస్‌ఈ, మచిలీపట్నం సర్కిల్‌

పారిశుద్ధ్యంపై దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

మండవల్లి: పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గా ప్రసాద్‌ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు సక్రమంగా ఉండే విధంగా చూడాలన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు ముంగర విజయనిర్మల, వైస్‌ ఎంపీపీ అగస్తి ఆదివిష్ణు, ఎంపీడీఓ కె.రామలింగేశ్వరరావు, ఈఓపీఆర్డీ శేఖర్‌ పాల్గొన్నారు.

సామర్థ్యాలకు అనుగుణంగా బోధన

ముదినేపల్లి రూరల్‌: ప్రాథమిక విద్యార్థుల మానసిక సామర్థ్యాలకు అనుగుణంగా నైపుణ్యాలతో బోధన చేయాలని ఎంఈఓ కె.నరేష్‌కుమార్‌ అన్నారు. మండలంలోని కాకరవాడ ప్రాథమిక పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యార్థులకు గణితం, ఆంగ్లం వంటి సబ్జెక్టులపై ఉండే భయాలను, అపోహలను విడనాడే విధంగా సులభ శైలిలో బోధించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం సక్రమంగా అమలు చేయాలని సూచించారు. రికార్డులు తనిఖీ చేశారు.

వైభవంగా జగన్నాథుడికి లక్ష తులసి పూజ



లక్ష తులసి పూజ నిర్వహిస్తున్న అర్చకులు

ముదినేపల్లి రూరల్‌: రెండో పూరీగా ప్రసిద్ధి చెందిన వడాలి శ్రీజగన్నాథస్వామి ఆలయంలో స్వామికి లక్ష తులసి పూజ బుధవారం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పలువురు అర్చకులు శ్రీసుభద్ర బలరామ సహిత జగన్నాథస్వామి వారి దారు విగ్రహాలను అందంగా అలంకరించి వేద మంత్రాల నడుమ లక్ష తులసి పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణ చేశారు.


ఘనంగా ధనుర్మాస మహోత్సవాలు



స్వామికి హారతి ఇస్తున్న అర్చకులు

గుడివాడ టౌన్‌: వార్షిక ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా స్థానిక జగన్నాథపురం పాటిమీద వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ముత్యాల హారతి నిర్వహించారు. ఆలయంలో ధనుర్మాసాల నిర్వాహణ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విశేష పూజలు చేసినట్లు ఆలయ ఈఓ కె. వేణుగోపాలరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదాంతం అప్పలాచార్యులు పాల్గొన్నారు.

గోదాదేవి, రంగనాథ స్వామికి ముత్యాల హారతి



స్వామికి ముత్యాల హారతులిస్తున్న భక్తులు

పామర్రు: ధనుర్మాసం సందర్భంగా పలు వైష్ణవ ఆలయాల్లో విశేష పూజలను నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక విష్ణాలయంలో భక్తులు స్వామివార్లకు ముత్యాల హారతిని సమర్పించారు. ఆలయంలో పూజా కార్యక్రమాలను అర్చకులు రొంపిచర్ల భార్గవ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ మేనేజర్‌ జన్ను వెంకటేశ్వరరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

కరెంటు బిల్లులు భోగి మంటల్లో పడేయండి

కలిదిండి(కైకలూరు): ప్రభుత్వం పెంచిన విద్యుత్‌ బిల్లులను భోగిమంటల్లో పడేయాలని సీపీఎం కలిదిండి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి శేషపు మహాకాళిరావు ప్రజలకు పిలుపునిచ్చారు. మూలలంక గ్రామంలో విద్యుత్‌ స్మార్ట్‌ మీటర్లు, ప్రస్తుత కరెంటు బిల్లులను నిరసిస్తూ కర పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు విలవిలలాడుతుంటే విద్యుత్‌ చార్జీల పేరుతో ప్రజలపై భారాలను మోపి అదానీకి దోచి పెట్టడం దుర్మార్గమన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్‌ చార్జీలు పెంచబోమని స్మార్ట్‌ మీటర్లను వ్యతిరేకించాలని చెప్పిన కూటమి పార్టీ నాయకులు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని డిమాండ్‌ చేశారు. సామాన్యులకు నష్టం కలిగించే స్మార్ట్‌ మీటర్లను వ్యతిరేకించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల మహేష్‌, సీహెచ్‌ శ్రీకాంత్‌, పి.సత్యనారాయణ. ఎస్‌ఎస్‌వీ సత్యనారాయణ పాల్గొన్నారు.

చదువు నైపుణ్యాలే భవిష్యత్‌కు దారి

మండవల్లి: చదువు, నైపుణ్యాలే భవిష్యత్‌కు దారి చూపుతాయని సూదాబత్తుల విజయ్‌కుమార్‌ అన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గుడివాడ గణేష్‌కుమార్‌ ఆధ్వర్యంలో చింతపాడు జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం డి.రవికుమార్‌ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు కెరీర్‌ గైడెన్స్‌ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మానవతా సంస్థ చైర్మన్‌ వెంకట సత్యనారాయణ, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో విజేతలు

గుడివాడ టౌన్‌: సంక్రాంతిని పురస్కరించుకుని పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక షా గులాబ్‌చంద్‌ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన పోటీల్లో 20 మంది విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించారు. గుడివాడ వాకర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగినట్లు గ్రంథాలయఅధికారి వెంకటరమణ తెలిపారు.

- స్థానిక విద్యావికాస్‌ హైస్కూల్లో జరిగిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్‌ డైరెక్టర్‌లు ముప్పాళ్ల సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రపంచ ఖో-ఖో పోటీల రిఫరీగా మడకా ప్రసాదు



గుడివాడ టౌన్‌: ప్రపంచ ఖో-ఖో కప్‌ పోటీలకు గుడివాడ ఎస్‌పీఎస్‌ హైస్కూల్‌ వ్యాయామ ఉపాధ్యాయుడు మడకా ప్రసాద్‌ చీఫ్‌ రిఫరీగా నియమితులయ్యారు. ఈ మేరకు బోర్డు కన్వీనర్‌ రాష్ట్ర ఖో-ఖో సంఘం కార్యదర్శి ఎం. సీతారామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుంచి ఢిల్లీలో జరిగే మొట్టమొదటి ప్రపంచ ఖో-ఖో కప్‌ పోటీలకు మడకా ప్రసాదు నియామకం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. మడకా ప్రసాదును పురపాలక సంఘ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఘనంగా ఫ్రెషర్స్‌ డే వేడుకలు



గుడ్లవల్లేరు: స్థానిక వీవీ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ ఫార్మాస్యూటికల్‌ సైన్సెస్‌ కాలేజీలో బుధవారం ఫ్రెషర్స్‌ డే వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్స్‌కు జూనియర్స్‌కు మధ్య స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పాలని కాలేజీ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ ఎ.లక్ష్మణరావు తెలిపారు. సంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలతో పాటు సినీ పాటలకు చేసిన డ్యాన్సులు ఆహూలతను ఉర్రూతలూగించాయి.

లారీ ఢీ కొని పెదనాన్న, కుమారుడు దుర్మరణం



ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

అయ్యంకి(మొవ్వ): మొవ్వ మండలం యద్దనపూడి శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెదనాన్న, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందారు. కూచిపూడి పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మొవ్వ మండలం అయ్యంకి గ్రామానికి చెందిన పడమట నాగరాజు(39), గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన పటమట పెద నాగ మునేశ్వరరావు(60)లు ద్విచక్ర వాహనంపై కూచిపూడి నుంచి అయ్యంకి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ వీరిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మృతుల తలకు బలమైన గాయాలు కావటంతో ఘటనా స్థలంలోనే ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనపై పామర్రు ఎస్‌ఐ రాజేంద్ర ప్రసాద్‌(కూచిపూడి ఇన్‌చార్జి) కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు కారణమైన లారీని అదుపులోకి తీసుకున్నారు. కాగా మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నాగరాజుకు భార్య, మునేశ్వరరావకు భార్య, వివాహమైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెదనాన్న, కుమారుడు కలిసి వ్యవసాయం చేస్తుంటారు. వీరు మొవ్వ మండలం పాలంకిపాడులో బుధవారం ఉదయం మృతి చెందిన బంధువు అంత్యక్రియలకు కలిసి హాజరయ్యారు.

బరితెగింపునకు రెఢీ

సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపందేలు, కోతముక్క, గుండాటకు గుడివాడ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు బరులు సిద్ధం చేస్తున్నారు. పట్టణంలోని బైపాస్‌రోడ్డు సమీపంలో తొమ్మిది ఎకరాల్లో భారీగా కోడిపందేలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహించేందుకు అధికార పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.



గుడివాడ బైపాస్‌రోడ్డులో కూటమి నాయకులు సిద్ధం చేసిన బరి



బైపాస్‌రోడ్డులో కోడి పందేలకు సిద్ధం చేసిన బరి

బరులు సిద్ధం చేస్తున్న అధికార పార్టీ నేతలు

గుడివాడరూరల్‌: గుడివాడరూరల్‌ మండలంలోని బిళ్లపాడు, రామనపూడి గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసేందుకు కూటమి నాయకులు సిద్ధమవుతున్నారు. నందివాడ మండలం పోలుకొండ, పుట్టగుంట, తమిరిశ గ్రామాల్లో భారీగా కోడి పందేలు, కోతముక్క నిర్వహించేందుకు బరులు సిద్ధం చేస్తున్నారు. పోలుకొండ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించిన వాటిని ధ్వంసం చేసి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేందుకు బరి సిద్ధం చేస్తున్నా రెవెన్యూ, పోలీస్‌ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పుట్టగుంటలో జాతీయ రహదారి పక్కనే బరి సిద్ధం చేస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమిరిశ జెడ్పీ ఉన్నత పాఠశాల పక్కనే కోడిపందేలు, జూదాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నందివాడ గ్రామంలో పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో పందేలు నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు, కౌతవరం, అంగలూరు, కూరాడ గ్రామాల్లో అధికార పార్టీ నాయకులే దగ్గర ఉండి స్వయంగా బరులు సిద్ధం చేస్తున్నారు.

పట్టించుకోని పోలీసులు

సంక్రాంతి పండుగ నెపంతో నియోజకవర్గంలోని గుడివాడ పట్టణ, రూరల్‌,నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని పలు గ్రామాల్లో అధికార పార్టీ నేతలే భారీగా బరులు ఏర్పాట్లు చేస్తున్నా సంబంధిత పోలీస్‌ అధికారులు మాత్రం తమకేమి తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జూదాలు నిర్వహించేందుకు ఎక్సైజ్‌, పోలీస్‌ అధికారులతో నిర్వాహకులు ముందస్తు ఒప్పందాలు చేస్తున్నట్లు సమాచారం. ఆయా శాఖల అధికారులకు భారీస్థాయిలో ముడుపులు ముట్టచెప్పినట్లు విశ్వసనీయ సమాచారం.

పట్టపగలే భారీ బరులు సిద్ధం





కలిదిండిలో బరుల ఏర్పాట్లులో నిమగ్నమైన కూలీలు ; బరులను సిద్ధం చేస్తున్న దృశ్యం

- జూదాలు వద్దని మొత్తుకుంటున్న పోలీసులు
- పట్టించుకోని కోడి పందేల నిర్వాహకులు

కై కలూరు: జూదాలు వద్దు.. సంప్రదాయ క్రీడలే ముద్దు.. ఇది ఓ వారం రోజులుగా పోలీసులు పదే పదే వల్లిస్తున్న స్లోగన్‌. కై కలూరు నియోజకవర్గంలో ఏ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చూసినా భారీ బ్యానర్లతో సంక్రాంతి వేళ కోడిపందేలు, పేకాట జోలికి వెళ్లవద్దని ఆయా గ్రామాల్లో ప్రజలకు పోలీసు సిబ్బంది అవగాహన కలిగిస్తున్నారు. కై కలూరులో అయితే పోలీసుశాఖ ఆధ్వర్యంలో యువత జూదాలకు ఆకర్షితులు కావద్దని క్రికెట్‌ టోర్నమెంట్‌ సైతం ఏర్పాటు చేశారు. ఒక వైపు ఇంతలా పోలీసు ప్రచారం జరుగుతున్నా.. మరోవైపు పందేల నిర్వాహకులు పట్టపగలే భారీ బరులను ఏర్పాటు చేస్తున్నారు. కలిదిండి నుంచి భోగేశ్వరలంక వెళ్లే రహదారిలో పంటపొలాల మధ్య భారీగా బరి ఏర్పాటు చేస్తున్నారు. ఇదే కాకుండా ముదినేపల్లి, మండవల్లి మండలాల్లో సైతం బరులకు సన్నాహాలు చేస్తున్నారు. గతంలో పండగ మూడు రోజులు ముందు బారులు వెలిసేవి. కూటమి ప్రభుత్వంలో నిర్వాహకులు ముందుగానే పందేలకు బరులను సిద్ధం చేసుకుంటున్నారు. కలిదిండిలో ఏర్పాటు చేస్తున్న భారీ బరిపై ఎస్సై వెంకటేశ్వరరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

అందరూ ఐక్యంగా ఉండాలి



పామర్రు: చిన్నారులు కుల మతాలకు తావులేకుండా అందరూ ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. స్థానిక అసీస్సీ హైస్కూల్లో జరిగిన సానుభూతి పండుగ వేడుకలో బుధవారం ఆయన మాట్లాడారు. చిన్నారులకు క్రమశిక్షణతో ఉంటూ అందరితో కలిసి మెలసి మెలగడం నేర్పించాలన్నారు. అనంతరం పలువురు చిన్నారుల పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆక్వా హబ్‌గా కైకలూరు

విస్తరిస్తున్న వైద్య, వ్యాపార రంగాలు

కైకలూరు: ఆక్వా హబ్‌గా కైకలూరు పట్టణం వినతికెక్కింది. చేపలు, రొయ్యల రైతులకు అవసరమైన మందులు సరఫరా చేసే ఆక్వా దుకాణాలు ప్రతి సెంటర్‌లోనూ అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో మంచినీటి చేపలు, రొయ్యల రిఫరల్ లేబోరేటరీ మత్స్యశాఖ ఆధ్వర్యంలో కైకలూరులో ఉండటం విశేషం. ఆక్వా రైతులకు సత్వర సేవలు అందించేందుకు ప్రైవేట్ ఆక్వా ల్యాబ్‌లు ఇటీవల ఎక్కువగా ఏర్పాటు చేశారు. ఆక్వా రంగానికి అవసరమైన మందుల సరఫరాలో చీర్ల శివరామకృష్ణ ఎండీగా భువన బయోలాజికల్ సేవలు అందిస్తోంది. ఫిష్ ఆంధ్రా ద్వారా ఏర్పాటు చేసిన దుకాణాల్లో పలువురు ఉపాధి పొందుతున్నారు. ఆక్వారంగంతో ఆర్థిక లావాదేవీలు అధికంగా ఉండటంతో అన్ని ప్రధాన బ్యాంకుల బ్రాంచీలు కైకలూరు ఏర్పాటు చేసుకున్నారు.

చేపల రుచులకు కేరాఫ్ కైకలూరు

చేపలు, రొయ్యల మాంసాహారులకు చక్కటి ఆతిథ్యం అందించే హోటళ్లు కైకలూరులో ఉన్నాయి. ఇతర ప్రాంతాల నుంచి ఎవరైనా వస్తే ఇక్కడ కొరమేను, పండుగప్ప, మట్టగిడిస, దొందులు, మెత్తళ్లు ఇలా అనేక రకాలైన డిష్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా ఎస్‌వీఎస్, వర్ష, ఎస్ఆర్, సాయిప్రియ, వేగ రెస్టారెంట్లతో పాటు అత్యాధునికంగా కంఫర్ట్ హోటల్ అందుబాటులో ఉంది. ఇక నూతన ప్రమాణాలతో లాడ్జీలు, కల్యాణ మండపాలు ప్రజల అవసరాలను తీరుస్తున్నాయి.


కైకలూరులో ఫిష్ ఆంధ్రా దుకాణం

ఆధ్యాత్మిక శోభకు ఆలవాలం

కైకలూరులో పట్టణ ప్రజలకు ఆరాధ్య దైవమైన శ్యామలాంబ అమ్మవారి ఆలయం పట్టణం నడిబొడ్డున ఉంది. కైకలూరులో సగం వ్యాపార దుకాణాలకు శ్యామల పేరు వచ్చేటట్లుగా బోర్డులు ఉంటాయి. 11వ శతాబ్దంలో నిర్మించిన మీసాల వెంకన్నస్వామి ఆలయంలో ఇక్కడ మరో వింత. స్వామికి బొడ్డులో కత్తి, ముఖంపై మొన తేలిన మీసాలు ఉండటం విశేషం.

పెరిగిన కాలేజీలు, విద్యా సంస్థలు

ప్రముఖ విద్యా సంస్థలు కైకలూరులో వెలిశాయి. డిగ్రీ వరకు కాలేజీలు స్థాపించారు. ప్రైవేటుగా పీజీ కోర్సులు చేసే అవకాశం కూడా అందుబాటులోకి వచ్చింది. కైకలూరు నుంచి ఇతర గ్రామాలకు బస్సు సౌకర్యాలను కాన్వెంట్లు అందుబాటులోకి తీసుకొచ్చాయి.

పుంజుకున్న జ్యూయలరీ వ్యాపారం

కైకలూరులో జ్యూయలరీస్ దుకాణాల సంఖ్య గతంతో పోల్చుకుంటే పెరిగాయి. ఇక్కడ స్నేహపూర్వక వాతావరణంలో వ్యాపారాలు నిర్వహిస్తారు. ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, ఫర్నీచర్ షోరూమ్‌లు, స్వీట్, బేకరీస్ ఇలా అనేక వ్యాపారాలు కైకలూరులో పుంజుకుంటున్నాయి.

అత్యాధునిక సేవలతో హాస్పిటల్స్

కైకలూరు పట్టణంలో గతంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడితే విజయవాడ, భీమవరం వంటి పట్టణాలకు రోగులను తీసుకెళ్లేవారు. ఇప్పుడు కైకలూరులో అత్యాధునిక సేవలతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అందుబాటులోకి వచ్చాయి. గుండె, ఎముకలు, ఊపిరితిత్తులు, చెవి, ముక్కు, కన్ను, దంత వైద్యం, చిన్న పిల్లల వైద్యులు, స్త్రీ సంబంధిత వ్యాధులు ఇలా అనేక రకాల సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా 50 పడకలు ఆస్పత్రి అందుబాటులో ఉంది.


కైకలూరులో ప్రభుత్వ ఆక్వాల్యాబ్


కైకలూరులో మెడికేర్ హాస్పిటల్


కైకలూరులోని ఎస్‌వీఎస్ హోటల్

ఆక్వారంగంతో జీవనోపాధి



ఆక్వారంగం కైకలూరు ప్రాంతంలో విస్తరించింది. ఈ రంగంపై అనేక మంది జీవనోపాధి పొందుతున్నారు. రైతులకు నాణ్యమైన మందులను సరఫరా చేసే కంపెనీలు అందుబాటులో ఉన్నాయి. కైకలూరు ప్రాంతంలో 10 సంవత్సరాలుగా భువన బయోలాజికల్ పేరుతో సేవలు అందిస్తున్నారు.

– చీర్ల శివరామకృష్ణ, భువన బయోలాజికల్ ఎండీ, కైకలూరు

12న ముగ్గుల పోటీలు

కూచిపూడి(మొవ్వ): సంక్రాంతి సందర్భంగా ఈ నెల 12వ తేదీన కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో గొట్టిపాటి సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టిపాటి సాయి తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతిగా రూ.5వేలు, మూడో బహుమతిగా రూ.2,500 అందజేస్తామని పేర్కొన్నారు.

టెన్త్ విద్యార్థులకు కెరీర్ గైడ్‌లైన్స్

గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో కౌతవరం జెడ్పీ హైస్కూల్లోని టెన్త్ విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల్లో మెలకులపై బుధవారం సుభాష్ చంద్ర బోస్‌తో కెరీర్ గైడ్‌లెన్స్ ఇప్పించారు. లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ చైర్మన్ వై.పి.సి.ప్రసాద్ పాల్గొన్నారు.

సూర్యగర్ పథకంతో బహుళ ప్రయోజనాలు

మండవల్లి: సూర్య గర్ పథకం ద్వారా బహుళ ప్రయోజనాలు పొందొచ్చని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కె.జ్యోతి ప్రసాద్ పేర్కొన్నారు. సూర్యగర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కర రావుకు కేంద్రం ద్వారా మంజూరైన రూ.78 వేల నమూనా చెక్కును బుధవారం అందజేసి అభినందించారు. చింతపాడు గ్రామానికి చెందిన తిరుపతి వెంకన్నకు రూ.7,800 సబ్సిడీ సొమ్మును అందజేశారు.

రేపు జాబ్ మేళా

కైకలూరు: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (స్కిల్ హబ్)లో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.శాంతి జ్యోతి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.జితేంద్ర బుధవారం తెలిపారు. జాబ్ మేళాలో గుంటూరు హోంకేర్ సర్వీసెస్, నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. సుమారు 100 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు. మేళాకు పదో తరతగతి, ఇంటర్, ఐటీఐ తదితర విద్యార్హతలతో 18–35 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. బయోడేటా, సర్టిఫికెట్ల నకళ్లతో హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు 62811 19575, 97013 57315లో సంప్రదించాలని తెలిపారు.